క్లుప్తంగా

ప్రభుత్వ ఆసుపత్రిలో ఒకేరోజు 13 డెలివరీలు



చిన్నారులతో వైద్యులు

వేములవాడఅర్బన్: వేములవాడ ఏరియా ఆసుపత్రిలో ఒక్క రోజు 13 డెలివరీలు అయినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రేగుల పాటి మహేశ్‌రావు తెలిపారు. అందులో సాధారణ కాన్పులు 4. ఆపరేషన్లు 9 చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆగస్టు నెలలో మొత్తం 161 డెలివరీలు చేశామన్నారు. మొదటి కాన్పులో నార్మల్ డెలివరీ అయి ఆడబిడ్డ జన్మిస్తే వాళ్లకు ఉయ్యాలలు ఇస్తున్నట్లు తెలిపారు. వేములవాడ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఏరియా ఆసుపత్రి సేవలు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ చైతన్యసుధా, సంతోష్‌చారి, తిరుపతి, జ్యోతి, బిందు, నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

సీఆర్పీ ఉద్యోగుల నిరసన



నిరసన తెలుపుతున్న సీఆర్పీలు

ఎల్లారెడ్డిపేట: తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించి సమాన పనికి సమాన వేతనం కల్పించాలని డిమాండ్ చేస్తూ సీఆర్పీ ఉద్యోగులు మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. జిల్లా సంయుక్త కార్యదర్శి బుర్ర ఉపేందర్‌గౌడ్ మాట్లాడుతూ ఆరోగ్య బీమాకు సంబంధించి హెల్త్ కార్డులు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఏ మండల అధ్యక్షురాలు రోషిణి, లావణ్య, రేణుక, రాజు, రమేశ్ పాల్గొన్నారు.

మహిళలు రక్షణ చట్టాలను వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న షీటీమ్ ఎస్సై అంజయ్య

కోనరావుపేట: మహిళలు, యువతుల రక్షణ కోసం ఉన్న చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని షీటీమ్ ఎస్సై అంజయ్య అన్నారు. కోనరావుపేట మండలం నిజామాబాద్, బావుసాయిపేట ఉన్నత పాఠశాలలో షీటీమ్ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. బాలబాలికలు వేధింపులకు గురైతే వారి రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరు ఈ చట్టాల గురించి తెలుసుకుని సహాయం పొందాలన్నారు. బాలికలను ఎవరైనా ప్రేమిస్తున్నానని వెంటబడినా, సోషల్ మీడియాలో వేధింపులకు గురిచేసినా షీటీమ్ ఫోన్ 87126 56425 నెంబర్‌కు చేసి సమస్యను తెలపాలన్నారు. ఫిర్యాదుదారులు నేరుగా రావాల్సిన అవసరంలేదని, ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. వారిపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. సీఎం కేసీఆర్ బాలికలు, మహిళల రక్షణ కోసం ప్రత్యేకంగా షీటీమ్స్ ఏర్పాటు చేశారన్నారు. మహిళలు, బాలబాలికలు, విద్యార్థినీ, విద్యార్థులకు రక్షణగా నిలుస్తూ సేవలందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై ఎస్.ప్రమీల, ప్రధానోపాధ్యాయురాలు లోకిని శారద, ఉపాధ్యాయులు, విద్యార్థులు, షీటీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

అభాగ్యుల ఆక్రందన

- గౌరవ వేతనం కాదు.. గౌరవమైన జీవితం కల్పించండి
- ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించండి
- దివ్యాంగుల విన్నపం

వేములవాడరూరల్: తన కడుపులో పుట్టిన కొడుకు తనను వృద్ధాప్యంలో కంటికి రెప్పలా చూసుకుంటాడని తల్లిదండ్రులు కలలు కంటారు. కానీ విధిరాత కొంతమంది జీవితాలను చీకటిమయం చేస్తుంది. అలాంటిదే కొందరు దివ్యాంగులు పుట్టుకతోనే అంగవైకల్యంతో కన్నవారే వారి ముందు ఆ దివ్యాంగులు పడుతున్న బాధలను చూస్తూ ప్రతిరోజు కన్నవారు కన్నీరు పెడుతున్నారు. విధిరాత ఎవరికి దేవుడు ఎలా రాస్తాడో కానీ దివ్యాంగుల పరిస్థితి మాత్రం దయనీయంగా ఉంటుంది. అలాంటి వారిని సీఎం చంద్రశేఖర్‌రావు పెద్ద మనసుతో రూ.3,016 ఉన్న పెన్షన్‌ను ఇటీవల రూ.4,016 కు పెంచడంపై హర్షం వ్యక్తం అవుతోంది. ప్రతిరోజు ఆరోగ్యపరంగా వారికి మందులు, ఇతర ఆరోగ్య సమస్యలతో నెలనెలా ఖర్చులతో తల్లిదండ్రులకు తలకు మించికి భారం అవుతుందని ప్రభుత్వం వారికి పెంచిన ఈ పింఛన్‌తో ప్రయోజనం ఉన్నప్పటికీ అందులో చదుకున్న దివ్యాంగులకు శాశ్వత పరిష్కారం చూపాలని వేడుకుంటున్నారు.



పింఛన్ కోసం తరలివచ్చిన దివ్యాంగులు (ఫైల్)

కొంతమంది చిన్నారులు పుట్టుకతోనే మానసిక దివ్యాంగులుగా ఉన్నారు. అలాంటి వారి ఆలనాపాలనా అన్ని వారి తల్లిదండ్రులే చూసుకుంటున్నారు. మరికొంత మందిలో కొంతవరకు అంగవైకల్యం కలిగి ఉండి విద్యనభ్యసించి ఇంటర్, డిగ్రీ, ఆపై చదువులు కూడా చదివిన వారున్నారు. కానీ వారికి ప్రభుత్వంలో ఎలాంటి ప్రత్యేక కోటా లేకపోవడంతో ఉద్యోగాల్లో అవకాశం లేక ఇంటి వద్దనే నిరుద్యోగులుగా ఉండిపోతున్నారు. ప్రభుత్వం ఇచ్చే నెల ఫించన్‌ను తీసుకుంటూ కుటుంబసభ్యుల మధ్య జీవితం గడుపుతున్నారు. ఎలాంటి ప్రైవేటు ఉద్యోగాలు చేయలేక నేడో రేపో ప్రభుత్వం తమను గుర్తిస్తుందనే నమ్మకంతో డిగ్రీ పట్టాలతో ఆశగా ఎదురుచూస్తున్నారు. వారిని ప్రతిరోజు చూస్తున్న తల్లిదండ్రులు తమ కొడుకు జీవితం గిట్లాయె అని ఆ తల్లిదండ్రుల ఆవేదన చెందుతున్నారు.

మండల స్థాయిలో అవకాశాలు కల్పించాలి

దివ్యాంగులుగా ఉన్న వారికి మండల స్థాయిలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో అవకాశాలు కల్పించాలని వారు కోరుతున్నారు. గ్రామ పంచాయతీ మొదలుకుని మండల స్థాయిలో పలు శాఖల ప్రభుత్వ కార్యాలయాలు ఉంటాయి. అలాంటి కార్యాలయాల్లో దివ్యాంగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే కుటుంబసభ్యుల మధ్య స్థానిక మండలంలో వారికి అనుకూలంగా ఉంటుంది. అలాంటి అవకాశాలు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

శుభకార్యాలకు దూరం

దివ్యాంగులుగా పుట్టిన వారి పిల్లల బాగోగులు చూసేందుకు తల్లిదండ్రులు ప్రతిరోజు ఎంతో శ్రమిస్తారు. వారికి శుభకార్యాలు, బంధుత్వాల నుంచి పిలుపు ఉన్నప్పటికీ వారి పిల్లల పరిస్థితిని బట్టి కొన్ని కార్యక్రమాలకు దూరంగా ఉంటారు. తాము ఉన్నన్ని రోజులు సేవ చేస్తాం కొడుకా మా తర్వాత మీ భవిష్యత్ ఏంటని ఆ దివ్యాంగుల ముందు కన్నీరు పెడతారు. ఇలా దివ్యాంగులు ఉన్న కుటుంబాల్లో పడుతున్న బాధలు వర్ణనాతీతం.

జిల్లాలో 10 వేలు

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 13 మండలాల్లో వివిధ కారణాలతో దాదాపు 10 వేల మంది దివ్యాంగులు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. అన్ని మండలాలకు చెందిన దివ్యాంగులకు ప్రభుత్వం పెంచిన పింఛన్ ఈ నెల 23న అందజేసింది. ఇంకా చాలామంది దివ్యాంగులు ప్రభుత్వం నుంచి పింఛన్‌లు రాక దరఖాస్తులు పెట్టుకున్నట్లు తెలిసింది.

ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలి



దివ్యాంగులను గుర్తించి పింఛన్ పెంచినందుకు రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రికి రుణపడి ఉంటాం. మాలో చాలామంది ఉన్నత విద్యాభ్యాసం చేసిన వారున్నారు. వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రత్యేకంగా గుర్తించి ఉద్యోగాల్లో అవకాశం కల్పించాలి.

– తిరుపతి, దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు, వేములవాడ

ప్రభుత్వానికి కృతజ్ఞతలు



నా కొడుకు వయస్సు 12 సంవత్సరాలు. ప్రతిరోజు ఆయనకు సేవ చేయాల్సిందే. మందులు ఇతర ఖర్చులు కూడా భారమవుతున్నాయి. అలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం గుర్తించి పింఛన్ పెంచడం మాలాంటి వారికి ఎంతో ఆసరాను ఇచ్చింది.

– కొడుకు విష్ణువర్ధన్(దివ్యాంగుడు)తో తండ్రి శ్రీహరి, చీర్లవంచ

ఉద్యోగాలు ఇవ్వాలి



దివ్యాంగులుగా ఉన్న మాలాంటి వారిని తల్లిదండ్రులు ఎన్నో ఇబ్బందులు పడి చదివించారు. మాలాంటి వారిని ప్రభుత్వం గుర్తించి పింఛన్ పెంచింది. కానీ శాశ్వత పరిష్కారం చూపేందుకు ఉద్యోగాల్లో అవకాశం కల్పిస్తే మా తల్లిదండ్రులకు భారం ఉండదు.

– బైరగోని వేణు, నర్సింగాపూర్, చందుర్తి

సమాచారం

4న డిగ్రీ అడ్మిషన్లకు తుది గడువు

గంభీరావుపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ కోర్సుల్లో పరిమిత సీట్లు ఉన్నాయని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.విజయలక్ష్మి తెలిపారు. అడ్మిషన్ పొందాలనుకునే విద్యార్థులు ఈ నెల 4లోపు దోస్త్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బీఏ ఇంగ్లిష్ మీడియంలో 6, బీకాం కంప్యూటర్స్‌లో 5, బీజెడ్సీలో 18, బీఏ తెలుగు మీడియంలో 32, ఎంపీసీఎస్‌లో ఒక సీటు చొప్పున ఖాళీగా ఉన్నట్లు వివరించారు.

నియామకం

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా రాఘవరెడ్డి

ఇల్లంతకుంట: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా మండలంలోని పొత్తూరు గ్రామానికి చెందిన భూంపెల్లి రాఘవరెడ్డిని నియామకం చేస్తున్నట్లు మానకొండూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, కరీంనగర్ జిల్లా పార్టీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు.

గిరిజన సంక్షేమ సంఘం కార్యవర్గం

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగుండారంలో శుక్రవారం గిరిజన సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భూక్య శ్రీనివాస్‌నాయక్, గౌరవ అధ్యక్షులుగా మూడవత్ హీరానాయక్, లకావత్ గంగారాం, ఉపాధ్యక్షులుగా అజ్మీరా మోహన్, అజ్మీరా శ్రీను, ప్రధాన కార్యదర్శిగా భూక్య శ్రీను, కార్యదర్శిగా మూడవత్ చంద్రం, కోశాధికారిగా బానోత్ రమేశ్, మూడవత్ మదన్, ప్రచార కార్యదర్శిగా గుగులోతు గణేశ్, బానోత్ జయరాంతో పాటు పది మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భూక్య శంకర్‌నాయక్, బంజారా సంఘం పెద్ద మనుషులు పాల్గొన్నారు.

తెలంగాణ ఇచ్చిన సోనియా రుణం తీర్చుకుందాం

- కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి



కండువాలు కప్పుతున్న మహేందర్‌రెడ్డి

గంభీరావుపేట: తెలంగాణ ప్రజల అరవై ఏళ్ల కలను సాకారం చేసిన సోనియాగాంధీ రుణం ఈసారి ఎన్నికల్లో తీర్చుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో శుక్రవారం పలువురు నాయకులు ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కడుతారని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ వస్తే ప్రజలు బాగుపడుతారని భావిస్తే కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం జరిగిన ఉద్యమం తర్వాత తెలంగాణ వస్తే నీళ్లు గజ్వేల్‌కు, నిధులు బీఆర్ఎస్ నాయకుల జేబుల్లోకి, నియామకాలు కేసీఆర్ కుటుంబానికి చేరాయన్నారు. సిరిసిల్ల నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి కేటీఆర్ 9వ ప్యాకేజీ పనులు ఎందుకు పూర్తిచేయలేకపోతున్నారో ఇక్కడి రైతులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇల్లు లేని నిరుపేదలకు రూ.5 లక్షల రుణసాయం, మహిళలకు రూ.500కే గ్యాస్ సిలిండర్, రూ.2 లక్షల రుణమాఫీ, పెన్షన్లు, ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు హమీద్, ఎంపీటీసీ పర్శరాములు, నాయకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు స్వీట్లు పంపిణీ



డిపోలో స్వీట్లు పంచుతున్న డిపో మేనేజర్ మురళీకృష్ణ

వేములవాడఅర్బన్: వేములవాడ ఆర్టీసీ డిపోకు రాఖీ పండుగ సందర్భంగా రూ.16.65 లక్షలు ఆదాయం రావడంపై హర్షం వ్యక్తం చేస్తూ డిపో మేనేజర్ మురళీకృష్ణ ఉద్యోగులకు అభినందనలు తెలుపుతూ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ డిపో చరిత్రలో ఎప్పుడు రానంత ఆదాయం వచ్చిందని అన్నారు. ఆగస్టు నెలలో డిపో లాభం రూ. 33 లక్షలు కాగా, ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు రూ.2.30 కోట్లు లాభం వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు సత్యనారయణ, శిరీష, శ్రీనివాస్ యాదవ్, అంజి, రామచంద్రం, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాల పింఛన్ విద్రోహ దినం



సిరిసిల్లఅర్బన్: నిరసన తెలుపుతున్న టీఆర్టీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు



కోనరావుపేట: నిమ్మపల్లిలో నల్లబ్యాడ్జిలతో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

సిరిసిల్లఅర్బన్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్, ఎంపీహెచ్ఎస్ రాజీవ్‌నగర్ పాఠశాలలో భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర కృష్ణప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

సిరిసిల్లఎడ్యుకేషన్: కలెక్టరేట్ ఎదుట జాక్టో నాయకులు నిరసన తెలిపారు. జాక్టో చైర్మన్ మొగిలి లక్ష్మణ్, విక్కుర్తి లక్ష్మీనారాయణ, పులి రాంగోపాల్, వేణుగోపాల్, హాజునాయక్, అజయ్, పిట్టల దేవరాజు పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలంలోని నిమ్మపల్లిలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో నల్లబ్యాడ్జిలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు కటకం శ్రీనివాస్, దేవేందర్ రెడ్డి, గాలిపెల్లి సంతోష్, సుభాష్‌రెడ్డి, జ్ఞానేందర్, దేవరాజు, సంధ్యారాణి, రాజమణి పాల్గొన్నారు. అలాగే తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్) మండలాధ్యక్షుడు నాంపెల్లి కనుకయ్య, ప్రధానకార్యదర్శి కాశిపాక తిరుపతి, రాష్ట్ర కౌన్సిలర్లు కట్కం శ్రీనివాస్, లక్ష్మీప్రసాద్, తహసీల్దార్ విజయ్‌ప్రకాశ్ రావుకు వినతిపత్రాన్ని సమర్పించారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం

చందుర్తి: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించిన తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన చేపట్టారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్, మండల అధ్యక్షుడు పుప్పాల శ్రీనివాసాచారి, జేఏసీ నాయకులు విక్కుర్తి లక్ష్మీనారాయణ, కైరి లింగయ్య, గుర్రం బాలకిషన్, లక్ష్మీనారాయణ, పల్లెవేని రమేశ్, రాకం రవికుమార్, రాజు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: బోయినపల్లి మండలంలోని కోదురుపాకలో నిర్వహిస్తున్న ఉన్నతి శిక్షణ కార్యక్రమంలో జిల్లా జాక్టో స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో పెన్షన్ విద్రోహదినం పాటిస్తూ ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి బత్తిని సత్యనారాయణ, జిల్లా ప్రధానకార్యదర్శి సదానందం, ఉపాధ్యాయులు ఉన్నారు.

దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ



ఉపకరణాలను అందుకున్న దివ్యాంగులు

వేములవాడరూరల్: జిల్లాలో ఉన్న దివ్యాంగులకు శుక్రవారం భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ ద్వారా ఉచిత ఉపకరణాలను పంపిణీ చేసినట్లు వేములవాడ భవిత సెంటర్ నిర్వాహకురాలు జయలక్ష్మి తెలిపారు. జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో వేములవాడ అర్బన్, రూరల్ మండలాల నుంచి 35 మంది దివ్యాంగులకు ఉపకరణాలు అందజేసినట్లు తెలిపారు. దాదాపు ఒక్కొక్క దివ్యాంగులకు రూ.10 వేల విలువగల ఉపకరణాలు వారికి అందజేసినట్లు ఆమె తెలిపారు.

గడపగడపకు కాంగ్రెస్‌ను విజయవంతం చేయాలి

ఇల్లంతకుంట: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 4 నుంచి ఇల్లంతకుంట మండలంలో పొత్తూరు గ్రామం నుంచి నిర్వహించే గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమానికి కార్యకర్తలందరూ తరలిరావాలన్నారు. కార్యక్రమంలో రాఘవరెడ్డి, వినయ్‌కుమార్, మహేందర్‌రెడ్డి, పసుల వెంకటి, రాజేందర్‌రెడ్డి, జమాల్ పాల్గొన్నారు.

వయోజనులందరూ ఓటు హక్కు కలిగి ఉండాలి

వీర్నపల్లి: వయోజనులందరూ ఓటు హక్కును కలిగి ఉండాలని తహసీల్దార్ ఉమారాణి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బీఎల్‌వోలకు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమానికి శుక్రవారం నిర్వహించారు. జనవరి 1, 2023 నాటికీ 18 ఏళ్లు నిండిన వారు ఓటు హక్కు కోసం తమ పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ నెల 8 వరకు ఓటర్ నమోదు కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఎంపీడీవో నరేశ్, ఉపతహసీల్దార్ ఎల్లాని ప్రవీణ్‌కుమార్, అన్ని గ్రామల పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

సామూహిక వ్రతాలు, కుంకుమ పూజలు



సిరిసిల్ల అయ్యప్ప ఆలయంలో కుంకుమార్చనలు

సిరిసిల్లటౌన్: పవిత్ర శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని సిరిసిల్ల అయ్యప్ప ఆలయంలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయంలోని సంతోషిమాత సన్నిధిలో సుహాసినిలు పాల్గొని ఇష్ట దైవాన్ని కొలిచి మొక్కులు తీర్చుకున్నారు. పసుపు బొట్లు ఇచ్చుకున్నారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు రాచ సాగర్‌స్వామి పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండలంలోని రేపాక సీతారాముల ఆలయంలో శ్రావణమాసం మూడో శుక్రవారం సందర్భంగా సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించడం జరిగింది.

అడ్వకేట్లను కలుసుకున్న 'ఆది'

వేములవాడ: వేములవాడ బార్ అసోసియేషన్‌లో శుక్రవారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ అడ్వకేట్లను కలుసుకుని తమకు మద్దతునివ్వాలని అర్థించారు. బలహీనవర్గాలకు చెందిన తాను ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

మొక్కలను సంరక్షించాలి

ఇల్లంతకుంట: నాటిన మొక్కలన్నిటిని సంరక్షించాలని ఏపీవో చంద్రయ్య అన్నారు. మండలంలోని గాలిపల్లి, నర్సక్కపేట గ్రామాల్లో హరితహారం మొక్కలను పరిశీలించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ఎల్లారెడ్డిపేట: మండలంలోని అక్కపల్లి, సింగారం గ్రామాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను సర్పంచులు ముక్క మధుకర్, నర్సాగౌడ్ పంపిణీ చేశారు.

ఏఎంసీ మాజీ చైర్మన్ సుధాకర్‌రావు మృతి

వేములవాడ: కొద్దిరోజులుగా అనారోగ్యానికి గురైన వేములవాడ ఏఎంసీ మాజీ చైర్మన్ అయిల్నేని సుధాకర్‌రావు శుక్రవారం మరణించారు.

ఆసుపత్రి వైద్యులకు అభినందనలు

వేములవాడఅర్బన్: వేములవాడ ఏరియా ఆసుపత్రిలో ఆగస్టు 29న ఒకే రోజు 8 మోకాళ్ల కీలు మార్పిడి శస్త్ర చికిత్సలు విజయవంతంగా చేసిన ఆసుపత్రి వైద్యులు అనిల్ బృందాన్ని సూపరింటెండెంట్ డాక్టర్ రేగులపాటి మహేశ్‌రావు, కలెక్టర్ అనురాగ్ జయంతి అభినందనలు తెలిపారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

గంభీరావుపేట: లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్, డాక్టర్ భాస్కర్ మాడేకర్ చారిటబుల్ ఐ హాస్పిటల్ రేకుర్తి వారి సౌజన్యంతో స్థానిక రెడ్డి సంఘ భవనంలో శుక్రవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు లక్కిరెడ్డి సంతోష్‌రెడ్డి, ఎర్ర శ్రీనివాస్, కోశాధికారి చేపూరి కిషన్, సభ్యులు పాల్గొన్నారు.

మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

రుద్రంగి: సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం నిర్వహించ తలపెట్టిన మహాధర్నా పోస్టర్‌ను శుక్రవారం ముదిరాజ్ సంఘం నాయకులు ఆవిష్కరించారు.

పరామర్శ

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లతిమ్మాపూర్ సింగిల్‌విండో వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి శర్మ తల్లి అనారోగ్యంతో మరణించగా సెస్ చైర్మన్ చిక్కాల రామారావు పరామర్శించారు.

కోనరావుపేట: మండలం మల్కపేటలో మాజీ సర్పంచ్ జంగిటి మల్లయ్య భార్య మృతి చెందగా డీసీసీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ పరామర్శించారు.

ఎస్‌జీఎఫ్ క్రీడాపోటీలు ప్రారంభం



కనగర్తిలో పోటీలను ప్రారంభిస్తున్న తహసీల్దార్



నామాపూర్‌లో ఫైనల్‌లో తలపడుతున్న బాలికల జట్లు

కోనరావుపేట: విద్యార్థులు అన్ని రకాల క్రీడా పోటీల్లో పాల్గొని జిల్లా, రాష్ట్రస్థాయి బహుమతులు సాధించాలని తహసీల్దార్ విజయ్‌ప్రకాశ్‌రావు అన్నారు. మండలంలోని కనగర్తిలో మండలస్థాయి ఎస్జీఎఫ్ క్రీడా పోటీలను శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో గెలుపోటములు సమానంగా స్వీకరించాలన్నారు. క్రీడలు మానసిక, శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయన్నారు. చాలా సంవత్సరాల తర్వాత క్రీడాపోటీలు నిర్వహించడం సంతోషకరం అన్నారు. సర్పంచ్ అనుపాటి భారతి, సెస్ వైస్‌చైర్మన్ దేవరకొండ తిరుపతి, ఎస్సై ఆంజనేయులు, ఎంపీడీవో రామకృష్ణ, డెయిరీ చైర్మన్ జిలెల్ల లక్ష్మారెడ్డి, పీఈటీలు మొయినొద్దీన్, అజయ్ కార్యదర్శి కవితారెడ్డి పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండలంలోని నామాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ శుక్రవారం ప్రారంభించారు. తొలిరోజు బాలికల విభాగంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, రన్నింగ్, షాట్‌పుట్ అంశాలలో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు ప్రతిభను చాటారన్నారు. కబడ్డీలో విజేత అండర్-17 ఆవునూర్, నామాపూర్ ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచాయి. అండర్ 14లో కబడ్డీ పోటీల్లో నామాపూర్, బందనకల్ విజేతలుగా నిలిచాయి. అండర్-14లో రన్నింగ్‌లో 100 మీటర్ల సంకీర్తన (నామాపూర్), ద్వితీయ స్థానంలో రక్షిత(కేజీబీవీ) అండర్- 17లో రన్నింగ్‌లో కనకలక్ష్మి, వైష్ణవీ విజేతలుగా నిలిచారు. ఎస్‌జీఎఫ్ కన్వీనర్ వెల్మల బుచ్చిరెడ్డి, సర్పంచ్ విజయరెడ్డి, సుజాత, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురేందర్‌రావు, సెస్ మాజీ డైరెక్టర్ విజయరామారావు, హెచ్ఎం సమ్మయ్య, పీఈటీలు సురేశ్, రాజశేఖర్, పర్శరాములు, రాజు, స్వప్న, సంధ్యారాణి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: వేములవాడ మున్సిపల్ పరిధి నాంపల్లిలోని శాంతినగర్ నిర్మల ప్రభుత్వ పాఠశాలలో వేములవాడ అర్బన్ మండల స్థాయి క్రీడా పోటీలను జెడ్పీటీసీ మ్యాకల రవి శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ రేగులపాటి హరిచరణ్‌రావు, వైస్ ఎంపీపీ రవిచందర్‌రావు, పీడీ హమీద్, నాయకులు పాల్గొన్నారు.

మిస్సింగైన సెల్‌ఫోన్లు అందజేత



ఫోన్ అప్పగిస్తున్న తంగళ్లపల్లి ఎస్ఐ వెంకటేశ్వర్లు

తంగళ్లపల్లి: మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన పత్తి భాగ్యలక్ష్మి మూడు నెలల క్రితం ఆటోల్లో వెళ్తున్న క్రమంలో తన ఫోన్ పోగొట్టుకుంది. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ సహాయంతో పోగొట్టుకున్న ఫోన్‌ను ఎస్ఐ వెంకటేశ్వర్లు రికవరీ చేసి శుక్రవారం ఆమెకి అప్పగించారు. ఫోన్ వెతకడంలో సహకరించిన కానిస్టేబుళ్ల రాజేంద్రప్రసాద్, శ్రీకాంత్‌ను ఎస్ఐ అభినందించారు.

ఎల్లారెడ్డిపేట: 37 రోజుల క్రితం మిస్సింగైన సెల్‌ఫోన్‌ను పోలీసులు సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిష్టర్ యాప్ ద్వారా గుర్తించి శుక్రవారం బాధితుడి భార్యకు అందజేశారు. వివరాలను ఎస్సై రమాకాంత్ వెల్లడించారు. మండల కేంద్రానికి చెందిన చెన్ని గోపి తన సెల్‌ఫోన్ పోయినట్లు గత నెల 25న పోలీసులకు ఫిర్యాదు మేరకు ఐఎంఈఐ నెంబర్ ద్వారా యాప్ సహాయంతో గుర్తించి స్వాధీనం చేసుకొని బాధితుడికి అందజేశారు.